*యథార్థగాథ*

# ఏడు రాత్రులు మూగ బాలుడ్ని వెంటాడిన కొండచిలువ

"ఈ మూగ వెధవ రాత్రి పడుకోడు, మనల్ని పడుకోనీడు" అంటూ విసుగ్గా చీదరించుకుంది సవతి తల్లి ఖాతీజా బేగమ్. పడుకున్న బెడ్ మీద నుంచి లేచి కూర్చుని ఏడుస్తూ బిక్కుబిక్కుమంటూ చూడసాగాడు ఏడేళ్ల అబ్దుల్లా.

"ఏరా! చచ్చిన నీ తల్లి నిన్ను బ్రతికించి నా ప్రాణం తీస్తోంది. ఈ మూగ జన్మ ఇంతటి చాలించి పుణ్యం కట్టుకో" అంటూ రుసరుసలాడింది.

ఆమె ప్రక్కనే గాఢనిద్రలో ఉన్న ఫరీద్‌కు నిద్రాభంగం కాగా లేచి "ఎందుకు వాడ్ని కసురుకుంటావు?" ఆమెకు సముదాయించి కొడుకును సైగలతో సమాధానపరచి నిద్రపుచ్చి ను నిద్రించాడు.

అబ్దుల్లాకు నిద్రలో ఏవేవో భయంకరమైన కలలు వస్తుండేవి. పైగా సవతి తల్లి పోరు, తన తండ్రి లేని సమయంలో ఆమె చీటికి మాటికి చితకబాదడం వంటివి ఆ చిన్న మనసును బాగా గాయపరిచేట్టు ఉండడం వలన అమితంగా రాత్రుల యందు కలలు కనేవాడు. దాంతో మూగగా రోధించేవాడు.

ఫరీద్ వ్యాపార నిమిత్తం అతను ఉంటున్న చంపారన్ నుంచి ముజాఫర్‌పూర్ వెళ్ళాడు. ఇదే అదనుగా భావించి సవతి తల్లి ఖతీజాబేగమ్ రాత్రి తనతో బాటు అబ్దుల్లా పడుకోబెట్టకుండా నిర్దాక్షిణ్యంగా కొట్టి ఒక మూలగా ఉన్న పంట నిల్వల గదిలోకి నెట్టి తలుపులు మూసేసింది. ఆ గదిలో గోధుమలు, పప్పుధాన్యాల బస్తాలతో బాటు పాడైన వస్తువులు ముమ్మరంగా ఉన్నాయి. ఆ విశాలమైన కొట్టుగదిలో ఎప్పుడూ జీరో వోల్టు బల్బు వెలుగుతూ ఉంటుంది. కారణం చీకటిలో ఎలుకలు స్వైరవిహారం చేస్తాయని.

అబ్దుల్లా ఆ గదిలో భయంభయంగా ఒక మూల ఒదిగి కూర్చుని గోడకు చేరగిలబడి ఏడుస్తూ చాలాసేపు గడిపాడు. అప్పుడప్పుడూ ప్రక్కనుంచి ఎలుకలు గెంతుతూ వెళ్తున్నాయి. వాటిని చూసి దడుసుకుని మూగగా రోధిస్తూ, అలా కొంతసేపటికి నిద్రలోకి జారుకున్నాడు.

ఒక్కసారి ఎవరో తట్టి లేపినట్లు అయింది. అబ్దుల్లా కళ్లు విప్పి చూసాడు. ఫాన్ గాలిలా బుస వినిపించింది. ఎదురుగా భయంకరంగా నాలుక చాపుతూ ఇరవై అడుగుల కొండచిలువ కన్పించింది. పెద్దసైజు దూలంలా ఉంది. భయంతో గజగజలాడిపోతూ, లేచి పరుగెత్తి తలుపులు తెరవడానికి ప్రయత్నించాడు. అవి తెరవబడలేదు. ఆ కొండచిలువ తన వైపుకు జరజర ప్రాకుకుంటూ వస్తోంది. తలుపులు ఎంతబాదినా సవతి తల్లికి విన్పించినా తెరవలేదు. చాలా దగ్గరగా వచ్చి విశాలంగా నోరు తెరిచింది. పాపమా మూగ అబ్దుల్లా దానికి దొరక్కుండా బస్తాలు వైపు పరుగెత్తాడు.

కొండచిలువ మొద్దులా అలా కొద్దిసేపు ఉండి మరల కదిలింది. అబ్దుల్లా దాన్నే చూస్తున్నాడు. తనవైపుకు ఈసారి వేగంగా రాసాగింది. బస్తాలపైకి ఎక్కేసాడు భయంతో విపరీతంగా చెమటలు పోసాయి.

కొంతసేపటికి ఎలుకల్ని ఒక పిల్లిని మింగేసి నిష్క్రమించిందా రాకాసి కొండచిలువ. అది ఎటువెళ్తున్నదా అని నిక్కినిక్కి చూసాడు.

కొట్టుగది చివరిలో కాలువగుండా వెళ్లిపోయింది. ఆ దారిన అది ఒక పాడుపడ్డ జమీందార్ కోటలోకి పోతోంది. ఇవేమీ తెలియని చిన్నారి అబ్దుల్లా భయంతో ఆ రాత్రం నిద్రపోలేక బిక్కచచ్చిపోయి బస్తాలమీద కూర్చున్నాడు.

సవతి తల్లి తెలవారాక తలుపుతీసి బస్తాల మీద ఉన్న అబ్దుల్లాను ఎగాదిగా చూసి "ఏమిట్రా ఆ గుడ్లగూబ చూపులు దిగిరా! బడికి వెళ్దువుగాని" అంటూ రుసరుసలాడుతూ వెళ్లిపోయింది.

అబ్దుల్లాకు భయం వలన చిన్నగా జ్వరం వచ్చింది. సైగలతో పాముగూర్చి సవతి తల్లికి వివరించాడు. "ఏమిటో నీ మూగసైగలు, అర్థం కావు. శుభ్రంగా ఉన్నావు. గట్టిపిండానివిరా, రోజుల పిల్లాడివి బ్రతికేసావు అంటే నీకు చావు రాదురా ఆ గదిలో ఎలుకలు నిన్ను ఏంచేస్తాయి. నువ్వేవాటిని తినేస్తావు" అంటూ రెండు మొట్టికాయలతో బడికి సాగనంపింది.

★ ★ ★

మరల రాత్రి అయ్యింది.

ఏదో తిని అబ్దుల్లా తండ్రి మంచం మీద దుప్పటి కప్పుకుని నిద్రపోయాడు. ఖతీజాబేగమ్ పనులన్నీ అయ్యాక ను నిద్రపోయే ముందు నిద్రపోతున్న అబ్దుల్లాను తట్టిలేపి బరబరా ఈడ్చుకుని కొట్టుగదిలోకి నెట్టి తలుపులు మూసేసింది. ఎంతగా రోధించి ప్రాధేయపడ్డా మూగ

– యర్నాగుల సుధాకరరావు

గా సైగలు వేసినా ఆ కఠిన హృదయం కరగకుండా ఆ కొట్టులోకి నెట్టేసింది.

అబ్దుల్లా నలువైపులా పరికించి చూసాడు. అప్పటికే వచ్చేసి సిద్ధంగా ఉందా రాకాసి కొండ చిలువ. ఈసారి అది ఉ  త్సాహంగా ఇటుగా రాసాగింది. అబ్దుల్లా తప్పించుకుని బస్తాలు ఎక్కేసాడు. అలా ఐదు రాత్రులు గడిచాయి.

అబ్దుల్లా భయంతో చిక్కి శల్యమైయ్యాడు. తిండి ఏదో తింటున్నాడు. పగలు నిద్రపోతున్నాడు. ఖతీజా హింసలు భరిస్తున్నాడు. తన తండ్రికోసం కాయలు కాచేట్టు చూస్తున్నాడు. ఇంకా ఫరీదు రాలేదు.

ఆరవరాత్రి యధాలాపంగా కొట్టు గదిలోకి రాత్రి పదిగంటలప్పుడు ఖతీజా అబ్దుల్లాను నెట్టేసింది. ఈసారి ఆ చిన్నారి హృదయం భోరున ఏడుస్తూ తలుపులు బాదసాగాడు.

జవాబుగా భయంకరమైన బుస విన్పించింది. కొండచిలువ తోక అటూ ఇటూ ఉ  త్సాహంగా ఊపుతోంది. అది ఆనందంగా ఉంది. బస్తాలు లేవు. ఆ రోజు ఖాళీ అయిపోయాయి. అబ్దుల్లా దానికి దొరకకుండా అటుఇటు పరుగెత్తసాగాడు. కాలికి చేతికి చిన్న చిన్న గాయాలు అయ్యాయి. రెట్టింపు ఉ  త్సాహంతో అది అందుకోడానికి వేగాన్ని పెంచి వెంటాడసాగింది.

అబ్దుల్లాలో పరుగెత్తే ఓపిక సన్నగిల్లింది. కోళ్లకోసం నిర్మింపబడ్డ గూడులోకి జొరబడి తలుపులు మూసాడు. అందులో ఉన్న కోళ్లు భయంతో పెద్దగా అరిచాయి. చెమటలు పోస్తూ భయంతో గజగజాలాడుస్తూ ఆ గూటిలో ఆ కోళ్ల మధ్య మిగిలాడు.

కొండచిలువ ఆ గూడు వద్దకు వచ్చి తలతో పొడవసాగింది. లోపల ఉన్న కోళ్లు మరింత బెదిరిపోయి గజాల తలుపులోంచి చూడసాగాయి. కొండచిలువ తలపై ముక్కులతో పొడవసాగాయి. దున్నపోతు మీద వర్షంలా ఉంది ఆ కొండ చిలువకు.

అబ్దుల్లాలో నిస్సత్తువ ఎక్కువ కాసాగింది. తలుపును గట్టిగా అదిమిపట్టే శక్తి కూడా సన్నగిల్లుతోంది. ఆ భయంకర సర్పం తలతో తలుపు మీద పొడుస్తూనే ఉంది.

ఈ లోగా ఒక కోడిపుంజు ముక్కుదెబ్బ సూటిగా కొండచిలువ కన్నుకు తగలడంతో ఇంత పెద్ద కొండచిలువ లుంగలు చుట్టుకుపోయింది. ఒక గంట అయ్యేసరికి మెల్లగా ప్రాకుకుంటూ వెళ్లిపోయింది.

★ ★ ★

జ్వరంతో బడిలో ఒక మూలగా కూర్చున్న అబ్దుల్లా మగతగా కళ్లు మూసుకుని గోడకు చేరగిలబడి ఉన్నాడు. టీచర్ పరిస్థితి చూసి ఇంటికి పొమ్మన్నాడు,  ను వెళ్లనని సైగలతో చెప్పి నీరసంగా చూడసాగాడు.

అబ్దుల్లాకు స్నేహితుడు జాన్ అనే చురుకైన కుర్రాడు ప్రక్కకు చేరి ఎందుకు ఇంటికి వెళ్లవు అని అడిగాడు. ఏడుస్తూ సైగలతో పాము గూర్చి



వివరించాడు. ఆ సైగలు అర్ధం చాలావరకూ తెలుసుకున్న జాన్ తన ఇంటికి అబ్దుల్లాను తీసుకువెళ్ళాడు.

జాన్ తండ్రి ఆ ఊళ్ళో సబ్ ఇన్ స్పెక్టర్. ఆ ఇద్దరి పిల్లల్నీ చూసి నవ్వుతూ పలకరించి తల్లిలేని మూగ అబ్దుల్లా పట్ల ఎప్పుడూ కనపరిచే జాలి, ఆప్యాయత అప్పుడూ కనబరిచాడు.

విషయం జాన్ తండ్రికి వివరించాడు. మొదట నమ్మలేదు. విపులంగా తెలియచేయడానికి మూగసైగలు ఆ సబ్ ఇన్ స్పెక్టర్‌కు అర్ధం కావడం లేదు. మూడో తరగతి చదువుతున్నందున అలా ఇలా అబ్దుల్లా రాయగలడు కనుక తెలివిగా పలక బలపం ఇచ్చి రాయమన్నాడు. మొత్తం వివరించాడు.

కొండచిలువ రాక, కొట్టుగదిలోకి నెట్టి వేయబడడం, తండ్రి గ్రామాంతరం వెళ్లడం, సవతి తల్లి హింసలు అన్నీ రాసి చెప్పాడు.

ఆ సబ్ ఇన్ స్పెక్టర్ మరింతగా సమాచారం రాబట్టి అంతులేని ఆశ్చర్యంకు గురయి కళ్ల నీళ్ళు త్రిప్పుకున్నాడు. ఆ అమాయక మూగబాలుని గుండెలకు హత్తుకున్నాడు. జ్వరంతో కాలిపోతున్న అబ్దుల్లాకు ఒక వైద్యునిచే చికిత్స చేయించి తన ఇంట్లో నిద్రపుచ్చి స్టేషన్‌కు వెళ్లాడు.

సాయంత్రం సబ్ ఇన్ స్పెక్టర్ స్వయంగా అబ్దుల్లాను తీసుకుని వెళ్లి ఖతీజా బేగమ్‌కు అప్పగించాడు. జ్వరం వచ్చినందున మా ఇంట్లో ఇంతవరకూ ఉండిపోయాడు అని చెప్పి అప్పగించాడు.

వెళ్లిపోతున్న యస్.ఐ.ను చూసి అబ్దుల్లా బావురుమన్నాడు. వెనక్కు వచ్చి సముదాయించి మరీ వెనుదిరిగాడు.

"ఏరా పోలీసోడి పిల్లలతో నీకు స్నేహమే మిత్రా బదుద్దాయి అంటూ లోపలికి ఈడ్చుకుపోయింది.

★ ★ ★

రాత్రి పదయ్యింది.

ఖతీజాబేగమ్ నిద్రపోతున్న అబ్దుల్లాను తట్టి లేపి మరీ ఈడ్చుకువచ్చి కొట్టుగదిలోకి నెట్టేసింది. జ్వరంతో బాగా నీరసించిన ఆ చిన్నారి బాలుడు భయంతో చుట్టూ చూసాడు. చింత నిప్పుల్లాంటి కళ్లతో రాకాసి లాంటి తెరుచుకున్న నోటితో సిద్ధంగా అల్లంత దూరంలో ఉందా కొండచిలువ.

ఖతీజా బేగమ్ తన గదిలోకి వెళ్తుండగా గుమ్మంలో తలుపు శబ్దం అయింది. ఎవరు వచ్చి ఉంటారా అని తలుపు తెరిచింది.

ఎదురుగా సబ్ ఇన్ స్పెక్టర్. అతని వైపు అర్ధంకాక చూస్తూ నిలబడింది. చాలా సేపట్నించి పొంచి ఉన్నాడని ఆమెకు తెలిదు.

"అబ్దుల్లాను చూడాలి అంటూ లోపలికి రాబోయాడు."

"ఉదయం రండి. ఇంత రాత్రి మీద గౌరవనీయమైన కుటుంబంలోకి రావడం మంచిది కాదు" కఠినంగా పలికింది.

ఈలోగా కొట్టుగది తలుపులు దబదబ మంటున్నాయి. సబ్ ఇన్ స్పెక్టర్ ముఖంలో రంగులు మారాయి. "నువ్వు తల్లివి కావు పై వి. ఆ చిన్నారి మూగ బాలుడిపై జాలి చూపాల్సింది పోయి దారుణంగా హింసించి కొట్టు గదిలోకి నెట్టు వా? భయంకరమైన కొండచిలువతో ఆ మూగబాలుడు రాత్రులు ఎలా వేగిపోతున్నాడో చూడు" అంటూ అటు కదిలాడు.

ఖతీజాకు కొండచిలువ పేరు వినగానే వెన్నులోంచి భయం పుట్టుకొచ్చింది.

సబ్ ఇన్ స్పెక్టర్ పరుగున వెళ్లి కొట్టుగది తలుపు తీసాడు. లోపల దృశ్యం హృదయ విదారకంగా ఉంది. అబ్దుల్లా కాలును నోటితో పట్టుకుని మింగుతున్న కొండచిలువను చూసేసరికి ఖతీజా పెద్దగా అరిచి స్పృహ తప్పిపోయింది.

సబ్ ఇన్ స్పెక్టర్ పొడుగాటి కర్ర కొండచిలువ నోట్లోకి తోసి అబ్దుల్లా కాలును లాగేసాడు. దాంతో ఆ సర్పం విందులువేస్తూ మీదకు రాబోయింది. పిస్తోలుతో దాని తలపై రెండుసార్లు షూట్ చేసాడు.

అదే సమయానికి అబ్దుల్లా తండ్రి ఫరీద్ నోటమాట రాకుండా నిలబడిపోయాడు. లుంగలు చుట్టుకుంటున్న కొండచిలువ, పాదం మీద పెద్ద గాట్లుపడి రక్తం కారుతూ కప్పించిన తన బిడ్డ అబ్దుల్లాను చూసి విలవిలలాడిపోయాడు. భార్య ఖతీజాను చంపేద్దామన్న కసితో ఆమె మీదకు వెళ్ళాడు.

సబ్ ఇన్స్పెక్టర్ వారించాడు.

చుట్టుప్రక్కల వాళ్ళు వచ్చి వాళ్ళ వెళ్లబెట్టారు. అబ్దుల్లా సవతిపోరు పూర్తిగా తెలుసుకుని తను ఎంత అసమర్ధుడో అర్ధం చేసుకుని ఫరీద్ భార్యను వదిలేసి కొడుకుతోనే గడిపాడు.

1972 ఏడాది తన ప్రాణాలను ఎంతో సాహసంతో రక్షించుకున్నాడని మూగ అబ్దుల్లాకు ప్రత్యేక బహుమతి బీహార్ రాష్ట్రప్రభుత్వం ఇచ్చింది. అలాగే అతని ప్రాణాలు రక్షించినందుకు సబ్ ఇన్స్పెక్టర్‌కు ప్రమోషన్‌తో బాటు ప్రో హ బహుమతినిచ్చింది.

●




నివారణోపాయం లేని ఎయిడ్స్ వ్యాధి మన దేశంలో మహాజోరుగా ప్రబలిపోతుంది. ప్రజలు దీనికి దూరంగా వుండాలని నేను కోరుకుంటున్నాను.

శిల్పాశిరోద్కర్

# అనిల్ మాధురి భవిష్యత్తును నాశనం చేస్తాడా?

అనిల్ కపూర్, మాధురీ దీక్షిత్‌ల కాంబినేషన్‌లో ఎన్ని సినిమాలు వచ్చాయో దాదాపు అన్నీ 'హిట్' అయ్యాయి. కాని ఈ మధ్య అనిల్‌ని వదిలేసి సంజయ్‌దత్‌తో సినిమాల్లో నటిస్తోందట మాధురి.

ఈ విషయంపై అనిల్ కపూర్‌ని తన అభి



ప్రాయం చెప్పమని అడిగితే ఇలా చెప్పాడతడు.

"మాధురీ నాతో నటించకపోతే నాకేం బాధలేదు. నేను ఆమె 'కెరీర్‌ని నాశనం' చేస్తానని అనలేదు. 'సాజన్' సినిమా హిట్ అయ్యిందని వాళ్ళ కాంబినేషన్‌ని ఉపయోగించుకుంటున్నారు నిర్మాతలు, దర్శకులు అంతే!